వార్త నిర్భయం లో రిపోర్టర్లు
కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే అవకాశం...
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా
పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంప్రదించవల్సిన ఫోన్ నెం:
7815803937-9949490828

తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 90 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ మంగళవారం- 24 - ఫిబ్రవరి - 2026
Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందా




- ఇటీవల రన్‌వే దాటిన తేజస్ జెట్, పైలట్ సురక్షితం
- ముందు జాగ్రత్తగా 30 సింగిల్ సీట్ విమానాలు తాత్కాలికంగా నిలిపివేత- ఇప్పటివరకు మూడు ప్రమాదాలు
- డెలివరీల ఆలస్యం మధ్య హెచ్‌ఏఎల్‌పై ఒత్తిడి

## భారత్ ట్యాక్సీ'తో కనీస ఆదాయం'
# క్యాబ్ డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పిన అమిత్ షా

- ప్రతి కిలోమీటర్‌కు కనీస బేస్ రేట్ నిర్ణయం
- లాభాల్లో 80% డ్రైవర్లకే కమిషన్ లేకుండా సేవలు
- మహిళల కోసం సారథి దీదీ ప్రత్యేక ఫీచర్
- మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా విస్తరణ లక్ష్యం

ఢిల్లీ : యాప్ ఆధారిత క్యాబ్ సేవల్లో డ్రైవర్లు తక్కువ ఆదాయం, ఎక్కువ కమిషన్ భారంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సహకార క్యాబ్ సర్వీస్ భారత్ ట్యాక్సీ వారికి భరోసా కల్పించనుంది. డ్రైవర్లకు




కనీస ఆదాయం ఉండేలా ప్రతి కిలోమీటర్‌కు బేస్ రేట్ ఖరారు చేస్తామని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

**దానికి మించిన లాభం మళ్లీ మీకే రావాలి: షా**

ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్ ప్రాంతాలకు చెందిన క్యాబ్, ఆటో డ్రైవర్లతో జరిగిన టౌన్ హాల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రైవేట్ యాప్ కంపెనీలు తమ లాభాల కోసం డ్రైవర్ల కనీస రేటును నిర్ణయించకుండా ఉంచాయని విమర్శించారు. "మీరు ఎంత పని చేసినా కనీసంగా సంపాదించే రేటు ఉండాలి. దాని మించిన లాభం మళ్లీ మీకే రావాలి" అని చెప్పారు. మిగతా..2లో

## బంగాల్‌లో అధికార మార్పు
# తీసుకురావాలి
### ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ

- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ
- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని పిలుపు

ఢిల్లీ : మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.



బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు. "మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## తెలంగాణ క్యాబినెట్ భేటీ..
# జనగణనపై కీలక చర్చ



- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(సోమవారం) క్యాబినెట్ సమావేశం అయింది.
- ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చిస్తున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 23 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(సోమవారం) క్యాబినెట్ సమావేశం అయింది.

మిగతా..2లో

## అనాథలకు ఉపాధి కల్పన..
# తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందాలు

- అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.
- ఇందులో భాగంగా తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి..



వివరాలు 2లో..

హైదరాబాద్, ఫిబ్రవరి 23 : అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాడ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. ఈ శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమీలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు.

## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై
# స్పందించిన కేటీఆర్

- ★ కేటీఆర్ సేవా సమితి, కేటీఆర్ సేవ పేరుతో కార్యకలాపాలు
- ★ తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని స్పష్టీకరణ
- ★ ఎవరైనా పని చేయాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేయాలని సూచన



## తిరుమల లడ్డూ వివాదం.. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట





- ఏకసభ్య కమిషన్ ఏర్పాటును సవాలు చేసిన సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్ కొట్టివేత
- కమిటీ విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసిన సుప్రీం ధర్మాసనం
- సిట్, కమిటీ దర్యాప్తులు వేర్వేరని, ఒకదానిపై ఒకటి ప్రభావం చూపవని వెల్లడి

అమరావతి : రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్ కమిటీ నివేదికకు మార్గం సుగమం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం ఆరోపణలకు సంబంధించిన వివాదంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ విచారణను కొనసాగించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కమిషన్ నియామకాన్ని సవాలు చేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇవాళ కీలక తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. మిగతా..2లో

## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు



- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు మోగనున్న ఎన్నికల నగారా
- ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం

ఢిల్లీ : తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) అనంతరం ఈరోజు తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. తాజా జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5.67 కోట్లుగా నమోదైంది. మిగతా..2లో


## ఏపీ అసెంబ్లీలో జైళ్ల సంస్కరణల బిల్లుకు ఆమోదం



- ఖైదీలకు క్షమాభిక్షపై హోంమంత్రి కీలక ప్రకటన!
- జైళ్లు, సంస్కరణల చట్టం సవరణ బిల్లు'ను ఏకగ్రీవంగా ఆమోదించిన ఏపీ అసెంబ్లీ
- జైళ్లను సంస్కరణాలయాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న అనిత
- ఖైదీలకు క్షమాభిక్ష కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని వ్యాఖ్య

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జైళ్లలో మగ్గుతున్న ఖైదీల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా

## రాజమహేంద్రవరం మృతుల కుటుంబాలకు
# రూ.10 లక్షలు సాయం



- అసెంబ్లీలో ప్రకటించిన సీఎం చంద్రబాబు
- కల్తీ పాల కారణంగా అనారోగ్యం బారిన పడిన ఘటనపై అధికారులతో సమీక్ష
- సీఎం సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ అధికారులు - ఘటనపై వివరాలు తెలుసుకున్న సీఎం

అమరావతి : రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ లో స్థానికులు అస్వస్థతకు గురైన ఘటనపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. లాలాచెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారని, 8 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశామన్నారు. అంతకుముందు కల్తీ పాల కారణంగా అనారోగ్యం బారిన పడిన ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్య శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు. అనారోగ్యం బారిన పడిన, మరణించిన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం బాధితులకు అందుతున్న వైద్యసాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని సీఎం సూచించారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో విక్రయదారులు 106 ఇళ్లకు పాలు పంపిణీ చేస్తున్నారని అధికారులు వివరించారు. మిగతా..2లో

## ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా
# జగన్‌కు నారా లోకేశ్ కౌంటర్

- భారత్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు వెళితే ఆ మ్యాచ్ తప్పక చూస్తానన్న లోకేశ్
- అవసరమైతే జగన్‌కు కూడా టికెట్ కొనిస్తానని సెటైర్
- వైసీపీ హయాంలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు రూ.1000 కోట్ల లబ్ధి అని ఆరోపణ
- హెరిటేజ్‌కు ప్రభుత్వ లబ్ధి చేకూరలేదని స్పష్టీకరణ
- బడ్జెట్‌పై చర్చ కోరేవాళ్లు సభను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్న



అమరావతి : టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరితే, ఆ మ్యాచ్ చూసేందుకు తాను తప్పనిసరిగా వెళ్తానని

మొదటి పేజీ తరువాయి

## ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా: జగన్‌కు నారా లోకేశ్ కౌంటర్

మంత్రి నారా లోకేశ్ అన్నారు. అవసరమైతే పులివెందుల ఎమ్మెల్యే (జగన్)కి కూడా తన డబ్బులతో టికెట్ కొనిస్తానని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గతంలో తాను శ్రీలంకలో క్రికెట్ మ్యాచ్ వీక్షించడంపై జగన్ చేసిన విమర్శలకు లోకేశ్ తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ లాబీల్లో సోమవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "క్రికెట్ మ్యాచ్ చూడటానికి స్టేడియంకు వెళ్లాలా అని జగన్ అంటున్నారు. టీమిండియా ఫైనల్‌కు వెళితే కచ్చితంగా వెళ్తాను. ఆయనకూ (జగన్‌కు) ఓ టికెట్ తీసుకుంటా" అని లోకేశ్ అన్నారు. తాను గతంలో సొంత డబ్బులతోనే మ్యాచ్ చూశానని మరోసారి స్పష్టం చేశారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వంపై, జగన్‌పై లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌కు చెందిన సాక్షి మీడియా, భారతి సిమెంట్స్ సంస్థలకు రూ.1000 కోట్ల మేర అడ్డగోలుగా లబ్ధి చేకూర్చారని లోకేశ్ ఆరోపించారు. అయితే, తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్‌కు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ప్రయోజనం కలగలేదని తేల్చిచెప్పారు. హెరిటేజ్ నెయ్యిపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ.. కిలో నెయ్యి మార్కెట్‌లో రూ.1,000కి పైగా ఉంటే, రూ.360కి ఎక్కడైనా దొరికితే అది కల్తీదేనని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే హెరిటేజ్‌పై సెబీకి ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చ జరగాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ విమర్శించారు. నిజంగా చర్చపై చిత్తశుద్ధి ఉంటే, నాలుగు రోజుల పాటు సభా కార్యక్రమాలను ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు.

## తిరుమల లడ్డూ వివాదం.. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట

తిరుమల నెయ్యి వ్యవహారంపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ దర్యాప్తు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా మరో కమిటీని ఎలా ఏర్పాటు చేస్తుందని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సీఎం చంద్రబాబు, టీటీడీ, సీబీఐని ప్రతివాదులుగా చేర్చారు. స్వామి వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం.. ఒక దర్యాప్తు సంస్థ విచారణ మరో కమిటీపై ప్రభావం చూపదని స్పష్టం చేసింది. "రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ పరిపాలనాపరమైన లోపాలను గుర్తించేందుకు ఏర్పాటు చేయబడింది. ఇది సీబీఐ దర్యాప్తును ప్రభావితం చేస్తుందని మేము భావించడం లేదు. చట్ట ప్రకారం సిట్, ఏకసభ్య కమిటీ తమ తమ విధులను నిర్వర్తించవచ్చు" అని ధర్మాసనం పేర్కొంది. ఈ రెండు విచారణలు వేర్వేరని, ఒకదాని పరిధిలోకి మరొకటి రాదని (ఓవర్‌లాపింగ్ కాదని) తేల్చి చెప్పింది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం నెయ్యి కొనుగోలు టెండర్లు, నిబంధనల సడలింపులో లోపాలు జరిగాయని సీబీఐ సిట్ తన నివేదికలో ప్రభుత్వానికి వెల్లడించింది. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా సూచించింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా ఎవరిపై, ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 45 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించింది. తాజాగా సుప్రీంకోర్టు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో దినేశ్‌కుమార్ కమిటీ తన విచారణను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది.

## అనాథలకు ఉపాధి కల్పన.. తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందాలు

పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండ్రస్ట్రీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ఫ్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రేమ్జీ యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రేమ్జీ యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అనాథ పిల్లల సంరక్షరణ ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించారు. వారికి కేవలం ఆశ్రయం కాదనిడ భవిష్యత్తు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని స్వతహగా ఎదిగేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఉద్ఘాటించారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రభుత్వంపరిశ్రమల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. సమగ్ర పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శక నిర్ణయంగా నిలవనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

హైదరాబాద్: తన పేరుతో కొంతమంది సంస్థలను ఏర్పాటు చేసినట్లు వచ్చిన వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' పేరుతో కొన్ని సంస్థలు కార్యకలాపాలు చేపడుతుండటంపై ఆయన స్పందించారు. తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని వెల్లడించారు. అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. తన పేరుతో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు ఎలాంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయం అందరూ గుర్తించాలని అన్నారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ పరిధిలోనే చేయాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను నిలిపివేయాలని, తనపై అభిమానం ఉన్నవాళ్లు బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలని సూచించారు.

## తెలంగాణ క్యాబినెట్ భేటీ.. జనగణనపై కీలక చర్చ

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చిస్తున్నారు. అయితే, స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన ప్రక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. జనగణన–2027 కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. మే 11వ తేదీ నుంచి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో జనగణన ప్రక్రియకు 89 వేల మంది సిబ్బందిని నియమించింది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. జనగణన 2027పై కేబినెట్ నిర్ణయాలని సీఎస్ రామకృష్ణారావు వెల్లడించారు. కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నలతో జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. హౌస్ లిస్టింగ్‌కు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను సీఎస్ వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన ప్రక్రియలో పాలుపంచుకుంటారని తెలిపారు.

## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు

గతంలో ఉన్న 6.41 కోట్ల ఓటర్లతో పోలిస్తే, ఈ ప్రక్షాళనలో ఏకంగా 74 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం గమనార్హం. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, నివాసం మారుతున్న వారి వివరాలను క్షుణ్ణంగా వెరిఫై చేసిన తర్వాతే ఈ భారీ తొలగింపులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. లింగ నిష్పత్తి పరంగా చూస్తే ఈసారి కూడా తమిళనాడులో మహిళా ఓటర్లే ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. మొత్తం 5,67,07,380 మంది ఓటర్లలో 2.89 కోట్ల మంది మహిళలు ఉండగా, 2.77 కోట్ల మంది పురుషులు, 7,617 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. డిసెంబర్ 19 నుంచి జనవరి 30 వరకు వచ్చిన లక్షలాది అప్లికేషన్లను పరిశీలించి, అర్హులైన కొత్త ఓటర్లను కూడా జాబితాలో చేర్చారు. ఈ వేసవిలో జరగబోయే ఎన్నికల కోసం ఈ జాబితానే కీలకం కానుంది.

## లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు'- స్టాలిన్ పై విజయ్ ఫైర్

### అధికార డీఎంకే ప్రభుత్వంపై విజయ్ తీవ్ర విమర్శలు

### స్టాలిన్ తప్పుడు హామీలతో మోసం చేస్తున్నారని ఆరోపణ

### టీవీకే, డీఎంకే మధ్యే అసలు రాజకీయ పోరాటమని స్పష్టం

### విజిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపు

ఢిల్లీ : తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

మార్పు ఎక్కడుంది?

వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు. తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు.

చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ!

ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్‌అప్ కామెడీ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు.

# రాజమహేంద్రవరం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు సాయం

మొదటి పేజీ తరువాయి

పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని అధికారులు తెలిపారు. మిగిలిన అందరి నుంచి శాంపిల్స్ తీసుకుంటున్నామన్నారు. పాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపామని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని అధికారులు వివరించారు. ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రాజమహేంద్రవరం వెళ్లాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కొనసాగుతోంది: రాజమహేంద్రవరంలో అనూరియా (మూత్రం ఆగిపోవడం) మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో కొంతమంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులు ఇంటిటా సర్వే చేపట్టినట్లు క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. కల్తీ పాలన ఆరోపణల నేపథ్యంలో పాలు పోసే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. 42 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోందని, పశువులు, వాటి ఆహారం శాంపిల్స్ సేకరించినట్లు కీర్తి చేకూరి చెప్పారు. పాల వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పాలు, పెరుగు శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ విభాగం సేకరించిందని అన్నారు. స్థానికుల్లో ఏ లక్షణాలున్నా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ భరోసానిచ్చారు. ఏ లక్షణాలున్నా 94940 60060 ద్వారా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.

### రాజమహేంద్రవరంలో అస్వస్థత, మరణాలపై సీఎం సమీక్ష

"ఇప్పటివరకు 73 శాంపిల్స్ సేకరించాం. ఇవాళ సాయంత్రానికి ఫలితాలు వస్తాయి. ఇంటింటి సర్వే కొనసాగుతోంది. ఎలాంటి లక్షణాలున్నా చికిత్స అందిస్తున్నాం. 42 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోంది. పశువులు, వాటి ఆహారం శాంపిల్స్ సేకరించాం. పాలు, పెరుగు శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ విభాగం సేకరించింది. ఇప్పటివరకు నలుగురు మరణించారు. తాడి కృష్ణవేణి, తాడి రమణి, రాధాకృష్ణమూర్తి, శేషగిరిరావు మరణించారు. 8 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇంటింటికి వెళ్లి రక్త నమూనాల సేకరణ కొనసాగుతోంది." - కీర్తి చేకూరి, జిల్లా కలెక్టర్ నాలుగుకు చేరిన అనూరియా మృతులు: ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ ఇద్దరు మృతి చెందారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రుల్లో పలువురికి చికిత్స చేస్తున్నారు. కలుషిత పాలు తాగి అస్వస్థతకు గురై బాధితులు ఆస్పత్రిలో చేరారు. రాజమహేంద్రవరం ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఘటన జరిగిన ప్రాంతాల్లో పాలు, నీరు, ఇతర నమూనాల సేకరణించారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు అధికారులు ఏర్పాటు చేశారు. ఘటనపై ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులు ఇంటింటా సర్వే చేపట్టారు. శాంపిళ్ల సేకరణ జరుగుతోంది: ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించి సమీక్షలు చేస్తున్నామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ తెలిపారు. పాలు సరఫరా చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. అనధికారికంగా నడుపుతున్న డెయిరీని సీజ్ చేశామని పేర్కొన్నారు. విజయవాడ నుంచి కూడా నిపుణులు వచ్చారని తెలిపారు. శాంపిళ్ల సేకరణ జరుగుతోంది. వాటి ఫలితాలు వచ్చాక మరిన్ని వివరాలు వస్తాయన్నారు.

# బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి : ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ

మొదటి పేజీ తరువాయి

ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు.

### టీఎంసీపై విమర్శలు

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు. "బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ.2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సిటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."



**- నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

### అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!

బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు. "మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ యువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

# తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందా

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : స్వదేశీ యుద్ధవిమానం తేజస్ మళ్లీ ప్రమాద వార్తల్లో నిలిచింది. ఫిబ్రవరి 7వ తేదీన సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని వాయుసేన ఎయిర్‌బేస్‌లో ల్యాండింగ్ సమయంలో తేజస్ ఫైటర్ జెట్ రన్‌వేను దాటి వెళ్లడంతో విమానం నిర్మాణ భాగాలకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఆ ఘటనలో పైలట్ ముందస్తు జాగ్రత్త పడడంతో సురక్షితంగా బయటపడ్డాడు.

### తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందా?

బ్రేక్ వ్యవస్థలో లోపం కారణంగానే ఆ ప్రమాదం జరిగి ఉండొచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఆ ఘటనపై అధికారిక ప్రకటన విడుదల చేయకపోయినా, భారత వాయుసేన ముందు జాగ్రత్త చర్యగా తమ వద్ద ఉన్న దాదాపు 30 సింగిల్‌సీట్ తేజస్ విమానాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి విమానాన్ని సాంకేతికంగా పూర్తిగా తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

### తేజస్ అంటే ఏమిటి

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసిన ఎల్‌సీఏ తేజస్ ఒక సింగిల్ ఇంజిన్, మల్టీ రోల్ ఫైటర్ జెట్. దీన్ని ఏరానాటికల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ అభివృద్ధి చేసింది. గగనతల రక్షణ, సముద్ర పర్యవేక్షణ, కచ్చితమైన దాడులు వంటి అనేక మిషన్లకు అనువుగా ఆ విమానాన్ని రూపొందించారు. 2003లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయీ దీనికి తేజస్ అనే పేరు పెట్టారు. సంస్కృతంలో తేజస్ అంటే కాంతి, శక్తి అనే అర్థం.



### ఇప్పటివరకు ఎన్ని ప్రమాదాలు జరిగాయంటే

తేజస్ విమానాలు 2016 నుంచి వాయుసేనలో సేవలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు మూడు ప్రధాన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మొదటి ఘటన 2024 మార్చిలో రాజస్థాన్ లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. ఆపరేషనల్ ట్రైనింగ్ సమయంలో తేజస్ విమానం కూలిపోయింది. అయితే పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు. ఆ ఘటనపై విచారణ కమిటీని నియమించారు.

### రెండో ప్రమాదం ఎక్కడ జరిగిందంటే

రెండో ప్రమాదం 2025 నవంబర్‌లో దుబాయ్ ఎయిర్ షోలో జరిగింది. ఎయిర్ డెమోన్స్ట్రేషన్ సమయంలో విన్యాసాలు చేస్తుండగా విమానం అదుపు తప్పి నేలమీద పడిపోయింది. ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దీనిపై కూడా విచారణ చేపట్టారు. ఇప్పుడు తాజా ఘటన మూడోది. అయితే ఇది క్రాష్ కాకపోయినా, రన్‌వే దాటడం వల్ల విమానం దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది.

### తేజస్ విమానాల డెలివరీలపై ప్రభావం?

ఇప్పటికే తేజస్ తయారీ, సరఫరా విషయంలో ఆలస్యం జరుగుతోంది. 2021లో రక్షణ మంత్రిత్వ శాఖ 83 తేజస్ వీసీ-1ూా జెట్ల కొనుగోలుకు భారీ ఒప్పందం కుదుర్చుకుంది. తర్వాత మరిన్ని 97 విమానాలకు మరో ఒప్పందం జరిగింది. కానీ ఇంజిన్ల సరఫరాలో జాప్యం కారణంగా ఉత్పత్తి షెడ్యూల్ వెనుకబడింది. ముఖ్యంగా జీఈ ఎయిర్ స్పేస్ ఇంజిన్ల డెలివరీల్లో ఆలస్యం కావడం ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం తేజస్ పై మరింత ఒత్తిడి తీసుకువచ్చే అవకాశముంది.


### సాంకేతిక తనిఖీలు పూర్తయిన తర్వాత మళ్లీ

అయినప్పటికీ, వాయుసేన వర్గాలు తేజస్‌పై పూర్తి విశ్వాసమే ఉందని, భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేస్తామని చెబుతున్నాయి. తేజస్ జెట్లను పూర్తిగా పక్కన పెట్టినట్లు ప్రచారం జరుగుతున్నా, అది తాత్కాలిక జాగ్రత్త చర్య మాత్రమేనని స్పష్టం చేస్తున్నాయి. సాంకేతిక తనిఖీలు పూర్తయిన తర్వాత మళ్లీ సేవల్లోకి తీసుకొస్తారు. స్వదేశీ యుద్ధవిమానంగా దేశ గర్వంగా నిలిచిన తేజస్ ప్రాజెక్ట్‌కు ఘటనలు సవాళ్లుగా మారినా, లోపాలను సరిదిద్దుతూ మరింత మెరుగైన భద్రతతో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా వాయుసేన కృషి చేస్తోంది.

# ఏపీ అసెంబ్లీలో జైళ్ల సంస్కరణల బిల్లుకు ఆమోదం

మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈరోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల 8వ రోజున రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత 'జైళ్లు, సంస్కరణల చట్టం సవరణ బిల్లు'ను ప్రవేశపెట్టగా, సభ దీనికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అనిత, జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా సంస్కరణాలయాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, కేంద్రం నిర్దేశించిన చట్టాలకు అనుగుణంగా రాష్ట్రంలోనూ సంస్కరణలు అమలు చేస్తామని ఆమె ప్రకటించారు. జైలు గోడల మధ్య కూడా మానవీయ విలువలు కాపాడాలన్న ఉద్దేశంతో మహిళా ఖైదీల పిల్లల కోసం ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా వారిని కేటగిరీలుగా విభజించి, వారిలో మానసిక పరివర్తన తెచ్చేందుకు 'ఓపెన్ ఎయిర్ జైళ్ల'ను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఖైదీలు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా వ్యవసాయం మరియు ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తామని, వారు చదువుకునేందుకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లుపై జరిగిన చర్చలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. జైళ్లలో సిబ్బంది కొరత, ముఖ్యంగా మహిళా సిబ్బంది లేకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన సభ దృష్టికి తెచ్చారు. 60 ఏళ్లు దాటిన వృద్ధ ఖైదీలకు, చిన్న చిన్న కేసుల్లో ఇరుక్కున్న వారికి సత్ప్రవర్తన ప్రాతిపదికన క్షమాభిక్ష ప్రసాదించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ హయాంలో తాము కూడా జైలు అనుభవాలను చూశామని గుర్తు చేసుకుంటూ, ఖైదీలు విడుదలయ్యాక జనజీవన స్రవంతిలో కలిసేలా ప్రభుత్వం



ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వివరణ అనంతరం బిల్లు ఆమోదం పొందడంతో, త్వరలోనే వందలాది మంది ఖైదీల విముక్తికి మార్గం సుగమం కానుంది.

# భారత్ ట్యాక్సీ'తో కనీస ఆదాయం'- క్యాబ్ డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పిన అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

అమూల్ మాదిరి సహకార మోడల్

భారత్ ట్యాక్సీని దేశంలో విజయవంతమైన సహకార సంస్థ అమూల్ నమూనాలో తీసుకొస్తున్నామని షా వివరించారు. రైతులు కలిసి అమూల్‌ను భారీ సంస్థగా తీర్చిదిద్దినట్లే, డ్రైవర్లు కలిసి ఈ ప్లాట్‌ఫారమ్‌ను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ సంస్థల్లో లాభాలు యజమానులకు వెళ్లిపోతే, ఇక్కడ మాత్రం సభ్యులకే తిరిగి చేరుతాయని అన్నారు.

డ్రైవర్లే భాగస్వాములు

కేవలం రూ.500తో షేర్ కొనుగోలు చేసి డ్రైవర్లు కంపెనీలో భాగస్వాములవుతారు. లాభాల్లో 80 శాతం డ్రైవర్లకు కిలోమీటర్ల ఆధారంగా పంపిణీ చేస్తారు. మిగిలిన 20 శాతం సంస్థ అభివృద్ధి కోసం నిల్వ ఉంచుతారు. కంపెనీ బోర్డులో కూడా డ్రైవర్లకు ప్రాతినిధ్యం ఉంటుందని తెలిపారు. వారి సమస్యలు నేరుగా పాలన స్థాయిలో వినిపించేలా వ్యవస్థ రూపొందించామని చెప్పారు.

మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్త సేవలు

ప్రస్తుతం దిల్లీ–ఎన్‌సీఆర్, రాజ్‌కోట్‌లలో సేవలు ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫారమ్‌ను మూడు సంవత్సరాల్లో దేశంలోని ప్రతి ప్రధాన నగరానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రారంభ దశలో కొంత సమయం పట్టినా, తర్వాత డ్రైవర్లకు లాభాలు స్పష్టంగా కనిపిస్తాయని షా తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు సహనం పాటించాలని కోరారు.

మహిళలకు 'సారథి దీదీ'

మహిళా ప్రయాణికుల భద్రత దృష్ట్యా యాప్‌లో సారథి దీదీ అనే ఫీచర్ తీసుకురానున్నారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలు మహిళా డ్రైవర్లను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రయాణం కూడా సురక్షితంగా మారుతుందని చెప్పారు.

ఫిర్యాదు వ్యవస్థ, రుణాలు

డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఆన్‌లైన్, కాల్ సెంటర్, ప్రత్యక్ష కేంద్రాల ద్వారా మూడు స్థాయిల ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహన రుణాలు సహకార బ్యాంకుల ద్వారా సులభంగా అందిస్తారు. బీమా సేవలను ×ఖీఖీజూ టోకియో జనరల్ ఇన్సూరెన్స్ భాగస్వామ్యంగా తక్కువ ప్రీమియంతో అందించనున్నారు.

కమిషన్ లేకుండా సేవలు

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఓలా, ఉబెర్, రాపిడో వంటి సంస్థలు డ్రైవర్ల ఆదాయంలో 2530 శాతం వరకు కమిషన్ తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. అయితే భారత్ ట్యాక్సీ మాత్రం డ్రైవర్ల నుంచి ఎలాంటి కమిషన్ తీసుకోదని స్పష్టం చేశారు. డ్రైవర్లు తమను తాము డ్రైవర్ గా కాకుండా సారథిగా భావించాలని షా సూచించారు.

ఏదైనా గౌరవప్రదమే: అమిత్ షా

కష్టపడి చేసే పని ఏదైనా గౌరవప్రదమేనని చెప్పారు. మొత్తంగా డ్రైవర్ల ఆదాయం, భద్రత, గౌరవం అనే మూడు అంశాలను కేంద్రంగా

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి కుమార్




బోధన్ పట్టణం ఫిబ్రవరి 23 వార్త నిర్భయం : ఇంటర్ పరీక్షలు ఎలాంటి లోపాలు లేకుండా, ఇబ్బందిగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి రవికుమార్ చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంట్ అధికారులకు సూచనలు తెలిపారు, పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఇమీడియట్ పబ్లిక్ పరీక్షల స్టాంగ్ రూమ్ ను ఆయన ఆకస్మితికంగా తనిఖీ చేశారు, ప్రశ్నపత్రాలను నిద్రపచ్చిన గదిని కూడా పరిశీలించి భద్రత ఏర్పాట్లను సమీక్ష నిర్వహించారు, పరీక్షలు నిర్వహణ సమయంలో ఏవైనా సమస్యలు తలికితేన పక్షంలో కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని తెలిపారు, పరీక్షల సమయంలో కట్టుదిట్టమైన భద్రత ఉండాలని అలాగే ప్రశ్నాపత్రాలు రహస్యతను కాపాడటంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించబోమని జిల్లా విద్యా అధికారి తెలిపారు.

## అర్ధరాత్రి ఆశ వర్కర్ల అరెస్ట్: పోలీసు స్టేషన్ కు తరలింపు



ఎడపల్లి ఫిబ్రవరి 23 వార్త నిర్భయం : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం వెళ్తున్న ఆశ వర్కర్లను ఆదివారం అర్ధరాత్రి ఎడపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని వారు ఆరోపించారు. స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజమణి, విజయ, సుజాత, పంచశీల, లత, పలు గ్రామాల నుండి వచ్చిన ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పరీక్షలు

## 25వ తేదీ నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

**ఉమ్మడి నిజాంబాద్ కామారెడ్డి జిల్లాలో 37 పరీక్ష కేంద్రాలు**

**మాస్ కాపీ లేకుండా సీసీ కెమెరాల పర్యవేక్షణ**

**పరీక్షలకు హాజరుకానున్న17953 మంది విద్యార్థులు**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**డీఐఈఓ అధికారి షేక్ సలాం**

బోధన్ ఫిబ్రవరి 23 వార్త నిర్భయం :ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కామారెడ్డి జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి షేక్ సలాం చెప్పారు. సోమవారం ఆయన ఆంధ్ర ప్రభతో మాట్లాడారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల 17 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 37 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో 7231 మంది, ఒకేషనల్ విభాగంలో 1782 మంది మొత్తం 9013 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 7149 మంది, ఒకేషనల్ విభాగంలో 1746 మంది మొత్తం 8946 విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు.

## దర్శనం కోసం పోతే దౌర్జన్యం ,రౌడీయిజం

## మీద పడి అనౌన్స్మెంట్ తెలంగాణ రాష్ట్రంలో పెద్దగుట్టలో రక్షణ కరువు

బోధన్ ఫిబ్రవరి 23 ( వార్త నిర్భయం):




నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలోని పెద్దగుట్ట బడాపాడు బాబా శాదుల దర్గా దర్శనానికి తెలంగాణ రాష్ట్రం నుంచి కాకుండా పక్క రాష్ట్రాలు మహారాష్ట్ర కర్ణాటకతోపాటు పలుచోట్ల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు ఆదివారం, శుక్రవారం ముఖ్యంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ మొక్కుబడులు తీర్చుకుంటారు కులమతల కత్తితంగా జాతీయ సమైక్యతకు ప్రతికగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ మొక్కుబడులు తీర్చుకుంటారు. కందూర్లు సమర్పించుకుంటారు అయితే ఇక్కడ దర్శనం కోసం వెయ్యి నుంచి 2000, 5000 రూపాయలు చెల్లించాల్సిందే ప్రతి చోట దోపిడీ అదేవిధంగా, ఏ వస్తువు కొనుగోలు చేయాలన్నా అధిక రేట్లు చెల్లించాల్సింది భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. అందులో భాగంగా మహారాష్ట్ర నుంచి వచ్చిన నాందేడ్ పట్టణ కేంద్రం కు చెందిన ప్రతిభా నాగేందర్ దర్శనం కోసం వస్తే అక్కడున్నవారు గెంటివేశారు. దురుసుగా మాట్లాడారు డబ్బులు అడిగారు, రౌడీయిజం . గుండాయిజం చేశారు అంతేకాకుండా మహారాష్ట్ర వాసుల గురించి తప్పుగా మాట్లాడమే కాకుండా మహారాష్ట్ర శాసన గురించి తప్పుగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని వర్ణి మండలం లో ఇదేనా శాసనం ఇదేనా చట్టం ,చట్టం ఎక్కడుంది భక్తులకు అరాస్మెంట్ చేయడమేనా అంటూ బాధితులు తెలిపారు. శుక్రవారం రోజుదంపతులు బాబా దర్శనం కోసం వస్తే ఈ ఘటన జరిగింది, బాధితులు వర్ని పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే ముగ్గురిపై కేసు నమోదు అయినట్టు పోలీసులు తెలిపారు.

## బోధన్ నియోజకవర్గంలో అకాల వర్షాలు దెబ్బతిన్న శెనగ పంటలు



బోధన్ ఫిబ్రవరి 23 వార్త నిర్భయం : బోధన్ నియోజకవర్గం లోని సాలూర, నవపేట్ రెంజల్ ఎడపల్లి మండలలోని గ్రామంలలో సోమవారం ఉదయం చిరు జల్లులతో కూడిన వర్షం కురిసింది. సోమవారం ఉదయం సుమారు 10 గంటల ప్రాంతం లో ఒక్క సారిగా ఆకాశంలో దట్టమైన మేఘాలు అలుముకోవడం తో వాతావరణం పూర్తిగా మారిపోయింది. వర్షం తో ద్విచక్ర వాహనాల పై వెళ్తున్న వాహన చోదకులకు అవాంతరం ఏర్పడింది. తుఫాన్ ప్రభావం తో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని ఇదివరకే వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# రైతులతో చర్చించాలి ఎమ్మెల్యే.

**గొల్లపల్లి రిజర్వాయర్ సమస్య పట్టని ఎమ్మెల్యే.**

**కారం పొడి రోకలిబండ శాంతమ్మ నాయకత్వం వర్ధిల్లాలి**

**రైతులు యొక్క ఆవేదన**

ఏదుల ఫిబ్రవరి 23( వార్త నిర్భయం)

ఏదుల మండలం జరుగుతున్న ఈ రిజర్వాయర్ గొల్లపల్లి చీరకపల్లి రైతుల యొక్క ఆవేదన ఇలాంటి ప్రజా పాలన మాకు వద్దు ఇలాంటి ప్రభుత్వాలు వాళ్ల అవసరాలు వాడుకోవడానికి వాళ్ల కాంట్రాక్టర్ సంపాదన కొరకు మళ్ళీ రాదు కాబట్టి ఈ ప్రభుత్వం కాంగ్రెస్ ఇప్పుడు విడిపోతే మళ్ళీ ఈ ఎమ్మెల్యే మెగా రెడ్డి బిక్ష దానం దొరకదు కాబట్టి నిజమైన ప్రభుత్వము అయితే ప్రజా ప్రభుత్వము అయితే రైతుల ప్రభుత్వం అయితే పేదలకు సహాయం చేసే ప్రభుత్వం అయితే గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వద్దని రైతులందరూ దీక్ష చేస్తున్న రోజులు ప్రజా



నాయకులకు తెలియదా ముఖ్యంగా ధర్నా చేస్తున్న వారిని భయపెట్టుటకు పోలీసుల వారిచేత కేసులు పెట్టించుట ఎంతవరకు సమంజసం నిజమైన నాయకులైతే ఇన్ని రోజుల నుంచి రైతులతో ఎందుకు చర్చలు జరుపరు. మేమందరము ఎమ్మెల్యే ని ఎన్నుకోలేదా ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ఎందుకు చోరువ చూపుటలేదు ఎన్ని కేసులు పెడతారు ఎంతమందిని ఇబ్బంది పెడతారు ఇవన్నీ చూస్తే ప్రజల పైన




కచ్చకట్టుతున్నారు ప్రజలను పోలీసులు కేసులు పెట్టి భయపెట్టుతున్నారు. మీ కచ్చలు భయాలు ఎప్పుడు ముందుకు సాగవు ప్రజా నాయకులు , మరియు అధికారులు, రిజర్వాయర్ వద్దని చేస్తున్న దీక్షలు చాలా చిన్నవి అనుకుంటున్నారు. కానీ మాకు ఇవి ప్రాణాలతో సమానమైన పోరాటం కావున ,ఇప్పటికైనా చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరుతున్నాము.శ్రీ వర్ధన్ రెడ్డి చేర్కపల్లి

# మున్సిపల్ విజయంలో యూత్ కాంగ్రెస్ పాత్ర కీలకం

**ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్**

సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 23 వార్త నిర్భయం

సూర్యాపేట: ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్రపోషించిందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిథులుగా హాజరై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, జిల్లా ఇన్ చార్జీలు వేలిమినేటి సురేష్, రమ్యకృష్ణలతో కలిసి మాట్లాడారు. స్థానిక



సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో పని విధంగానే రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటూ ఎన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జిల్లా యూత్ కాంగ్రెస్ బలోపేతంపై చర్చించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేధితలక్షాదిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా



సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహార్, జిల్లా ఉపాధ్య క్షులు శ్రావ్యారెడ్డి, సోషల్ మీడియా ఇన్ చార్జీ నవీన్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమార్, విజయ భాస్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్, అబ్దుల్ అజీం, జావిద్ బేగ్, కుక్కడపు మహేష్, వినయ్, పవన్, సుధీర్, వివిధ మండాల అధ్యక్షులు అశోక్, అనీల్, సాయి, ఎల్లేష్, గణేష్, సందీప్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోని పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 23 వార్త నిర్భయం

ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరిం చాలని



కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 48 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 8, వైద్య ఆరోగ్య శాఖ అధికారి 7, డి ఆర్ డి ఓ 6 మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 99



దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు , మహిళా, శిశు సంక్షేమ అధికారి కే. నర్సింహారావు,,డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,,డి ఈ ఓ అశోక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్ అధికారులు, సిబ్బంది, హాజరైనారు.

# అర్రైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన వారోత్సవాలు..

**- సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి..**

**- రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పట్ల విద్యార్థులు ఇతరులను చైతన్య వంతం చేయాలి..**

**.... జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి..**

**పట్టణ ఇన్స్పెక్టర్ కె.వెంకటయ్య**

సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 23 వార్త నిర్భయం

రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాలలో ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అర్రైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక సాయి గౌతమి కళాశాల నందు సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి హాజరై రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించడం అంటే ఒక కుటుంబం రోడ్డు పాలవడమని ఇలాంటి సంఘటనలు నిత్యం అనేకం చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే అవగాహన ముందస్తు జాగ్రత్తలే మార్గమని తెలిపారు. విద్యార్థి దశ నుండే సామాజిక అంశాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల విద్యార్థులు అంబాసిడర్స్ గా ఉండి తల్లిదండ్రులను చుట్టుపక్కల ఉన్న ప్రజలను పెద్దవారిని నిరక్షరాశులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు. పిల్లలు వాహనాలు నడపకూడదని తెలిపారు, తల్లిదండ్రులు పెద్దలు హెల్మెట్ ఉపయోగించేలా వారికి తెలియ



పరచాల న్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ పట్టుదలతో కృషి చేయాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం నందు హాజరైన పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రమాదాల నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం నందు కళాశాల రెస్పాండెంట్ భావన్ రెడ్డి ప్రిన్సిపల్ ఎర్రగాని లక్ష్మయ్య డైరెక్టర్. సోమిరెడ్డి యాజమాన్యం, రెండవ పట్టణ ఎస్సై శివతేజ, ఎండి అప్సర్ సోన్ పాషావసీం బాబారాజశేఖర్విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో ఉచిత అన్నప్రసాదం



దేవరకద్ర ఫిబ్రవరి 23 (వార్త నిర్భయం)

: – శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమం శ్రీశ్రీశ్రీ ఈశ్వర వీరప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత అన్నప్రసాదం కార్యక్రమం దేవరకద్ర కు చెందిన మేదరి బాలకృష్ణ ధర్మపత్ని అంజలి, మేదరి శివ, ధర్మపత్ని అంజలి దంపతులు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులకు ఒక పూట ఆకలి తీర్చడం స్వామి వారి కృప భక్తుల అందరికీ కలగాలని అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ అన్నప్రసాద కార్యక్రమం చేపట్టిన కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీర్వాదం కలగాలని దేవస్థానం చైర్మన్ బిస్ నర్సింహారెడ్డి, కమిటీ సభ్యులు, అర్చకులు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, దేవాలయం ఈఓ కోమల్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ కమిషనర్

## సన్మానించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



బోధన్ ఫిబ్రవరి 23 వార్త నిర్భయం :బోధన్లో మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సన్మానించారు.ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడంలో కమిషనర్ చేసిన కృషిని కలెక్టర్ ప్రశంసించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారుల సమన్వయం, క్రమశిక్షణతో కూడిన చర్యలు మరియు ప్రజల సహకారం వల్లే ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగమైన సిబ్బందిని కూడా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# పసిపాప మరణానికి కారణమైన వారిపై హత్య నేరం కేసు పెట్టాలి

**బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి**

**పెత్తందారులకు కొమ్ము కాసిన ఎస్ఐ, సీఐ పోలీసులను విధుల నుండి తప్పించాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్....**



సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 23 వార్త నిర్భయం

సూర్యాపేట:నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో దళిత, రజక కుటుంబాలను అడ్డుకోవడంతోపాటు పసి పాపను తొక్కి చంపిన పెత్తందారులను హత్య నేరం కింద వెంటనే అరెస్టు చేయాలని , బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పెత్తందారులకు కొమ్ము కాసిన ఎస్ఐ, సీఐ ఇతర పోలీసులను తక్షణమే విధుల నుండి తొలగించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జాతరలో దర్శనం టికెట్ కు రసీదు ఇవ్వాలని అడిగినందుకు పెత్తందారులు దాడి చేసి కొట్టడమే కాకుండా పసిపాపను కాలితో తొక్కి చంపిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి వారిపై హత్య నేరం కేసు నమోదు చేయాలని అన్నారు. బాధితులు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదును పక్కనపెట్టి పెత్తందారులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాధితులపై రివర్స్ కేసు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు పెత్తందారులకు కొమ్ము కాయడం బాధాకరమన్నారు. పోలీసులందరినీ విధుల నుండి తక్షణమే తప్పించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రజా ప్రతినిధులు ఆ ప్రాంత ఎంపీ మల్లురవి ఇప్పటివరకు నోరు చెప్పకపోవడం అనేక అనుమానాలకు కారామవుతుందన్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలు చూసుకొని గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఘటనలకు పెత్తందారులు పాల్పడుతున్నారని, బాధితులతో ఎవరూ మాట్లాడొద్దని బెదిరించడం, బాధితులకు శాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇంటిని నిలుపుదల చేయడం వంటి చర్యలు ఆందోళన సమంజసం కాదన్నారు. తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని బాధితులకు అండగా ప్రభుత్వం నిలబడాలని, లేని పక్షంలో సామాజిక సంఘాలను ఇతర ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ప్రజావాణిలో రెండు దరఖాస్తులు

## 1 గ్రామంలో వీధి రోడ్డులో ఇంటి నిర్మాణం చేపడుతున్నారని




ఉద్యోగస్తులకు ఇన్కమ్ సర్టిఫికెట్ ఇచ్చారని

దేవరకద్ర ఫిబ్రవరి 23 వార్త నిర్భయం : – దేవరకద్ర మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణిలో రెండు దరఖాస్తులు వచ్చాయని ఎంపీటీవో శ్రీనివాసరావు తెలిపారు. 1అడవి అజిలాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిరుపేదలకు సర్వేనెంబర్ 3లో భూమి కొనుగోలు చేసి నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చారు. అట్టి ఇంటి స్థలాల్లో ఇల్లు నిర్మాణం చేపట్టారు. ఇంటి నిర్మాణానికి ఉన్న రోడ్డును బ్లాక్ చేసి ఇంటి నిర్మాణం చేపడుతున్నారని ప్రజావాణిలో ఎంపీడీవో శ్రీనివాసరావుకు, జిల్లా కలెక్టర్ కు మేదరి రాజేష్ ఫిర్యాదు చేశారు. 2 దేవరకద్ర తాసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగస్తులకు ఇన్కమ్ సర్టిఫికెట్ ఇచ్చారని దేవరకద్ర ప్రజావాణిలో ఎంపీడీవో శ్రీనివాసరావుకు, జిల్లా కలెక్టర్ కు దేవరకద్రకు చెందిన రాజు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ప్రజా వాణి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ దీపికా రెడ్డి, మండల అధికారులు ఉన్నారు.

## రుద్రూర్ లో మహిళా న్యాయవాదిపై దాడి దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎస్ఐ దీంతో బోధన్ బార్ అసోసియేషన్ విధుల బహిష్కరణ





బోధన్ ఫిబ్రవరి 23 వార్త నిర్భయం :రుద్రూర్ గ్రామంలో బోధన్ బార్ అసోసియేషన్ సభ్యురాలు, అడ్వకేట్ జి. కల్యాణిపై ఆదివారం సాయంత్రం జరిగిన అమానుష దాడిని నిరసిస్తూ బోధన్ బార్ అసోసియేషన్ సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించింది. ప్రెసిడెంట్ బి. రాములు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో, దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపే వరకు కోర్టు విధులను పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు వెంటనే 'అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్'ను అమలు చేయాలని డిమాండ్ చేయడంతో పాటు, నిందితుల తరపున ఏ న్యాయవాది కూడా బెయిల్ పిటిషన్లు దాఖలు చేయకూడదని కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిరసన కాలంలో కక్షిదారులపై ఎలాంటి ప్రతికూల ఉత్తర్వులు జారీ చేయవద్దని గౌరవ న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేస్తూ, బాధితురాలికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ విద్యార్థికి ల్యాప్ టాప్



దేవరకద్ర ఫిబ్రవరి 23 వార్త నిర్భయం : – దేవరకద్ర మున్సిపాలిటీలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం దేవరకద్ర పట్టణంలోని రైల్వేస్టేషన్ ఏరియాకు చెందిన ఖాదర్ కుమారుడు సల్మాన్ కు ఇంజనీరింగ్ చదువుల కోసం ల్యాప్ టాప్ ను మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ యుగంధర్ రెడ్డి, అధ్యక్షులు అంజన్ కుమార్ రెడ్డి, నాయకులు వెంకటేష్, బాలరాజ్, నరసింహ, కొండలు తదితరులు ఉన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 23 వార్త నిర్భయం

త్వరలో నిర్వహించు ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించబడతాయని, ఇట్టి వార్షిక పరీక్షలకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్, మున్సిపల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా





మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశ్న, జవాబు పత్రాలు డోర్ క్లోజ్డ్ వాహనాలలో మాత్రమే తరలించాలని సూచించారు. జిల్లాలో 69 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణకు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్కాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా అదనపు బస్సులు నడపాలని తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిఈఓ అశోక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, డిపిఓ యాదగిరి, పోలీస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.------
-----------------------------------

జారీచేసినవారు జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట.

# పిడి ఎస్ యు నాయకుడు పై ఎస్పి కి కలెక్టర్ కు ఫిర్యాదు.

**సంఘం పేరుతో అక్రమ వసూలు.**

**మాదిగ విద్యార్థి జేఏసీ జిల్లా నాయకులు**

**జనంపల్లి కిరణ్**

**వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులు**

**బీ శ్రీకాంత్.**

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 23 ,(వార్త నిర్భయం) వనపర్తి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులను టార్గెట్ చేస్తూ బ్లాక్ మెయిల్ అక్రమ డబ్బులు వసూలు చేస్తున్న పవన్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అని చలామణి అవుతున్న ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్కు ఎస్పీకి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కుమార్ పీడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అని చెబుతూ గత 15 సంవత్సరాల క్రితం బి ఫార్మసీ చేయుటకు వనపర్తికి నల్గొండ జిల్లా నుండి ఇక్కడికి వచ్చి ఇక్కడి నుండి పాలమూరు విశ్వవిద్యాలయంలో బి ఫార్మసీ చేస్తూ తన ఆర్గనైజేషన్ లో ఎవరు కార్యకర్తలు లేకున్నా విద్యార్థి నాయకుడిగా చలామణి అవుతూ అక్రమ ఉసురులకు





పాల్పడుతున్నారని ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలను చిన్న చిన్న తప్పులు చూయించి డబ్బులు డిమాండ్ చేయడం కోచింగ్ సెంటర్ దగ్గరికి వెళ్లి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని డబ్బులు వసూలు చేయడం విద్యార్థి సంఘాల మీటింగ్ ఉన్నాయని ప్రైవేట్ స్కూల్స్ కాలేజెస్ హాస్టల్స్ దగ్గరకు వెళ్లి వేల రూపాయలు డిమాండ్ చేయడం గవర్నమెంట్ హాస్టల్స్ కేజీబీ యు దగ్గరకు వెళ్లడం చిన్న చిన్న తప్పులను వీడియో తీయడం వీడియోలో చూపిస్తానని డబ్బులు డిమాండ్ చేయడం మహిళ ఉద్యోగుల దగ్గర వేల రూపాయల డిమాండ్ చేయడం వేధించడం గవర్నమెంట్ ప్రైవేట్ ఎంప్లాయిస్ సర్వీస్ విషయాలలో దూరడం చిన్న చిన్న పొరపాట్లను పెద్దగా చేయడం మీడియా లో వేయించడం దాని కొరకు డబ్బులు డిమాండ్ చేయడం గతంలో కే జి బి యు లో ఉద్యోగాలు పెట్టిస్తానని డబ్బులు షూట్ చేస్తున్నారని రియల్ ఎస్టేట్ చేస్తూ తన సంఘం టి డి ఎస్ యు పేరు చెప్పి ఆస్తులు జప్తు చేస్తున్నాడని పనిచేయకుండానే బ్లాక్ మెయిల్ ద్వారా విపరీతంగా డబ్బులు సంపాదిస్తూ భూములు కొనడం కార్లలో తిరగడం మెడికల్ షాప్స్ నిర్వహించడం ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో భాగస్వామిగా ఉండడం విద్యార్థి సంఘం పేరు చెబుతూ కోట్లు దండుకుంటున్నారని పి డి ఎస్ యు సంఘంలో పట్టుమని పదిమంది కార్యకర్తలు లేకున్నా అక్రమావస్తులకు బరితెగించారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పిడిఎస్యు నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు

# మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తాం

**మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి**

దేవరకద్ర ఫిబ్రవరి 23 (వార్త నిర్భయం) : – దేవరకద్ర మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తామని మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశం మేరకు సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీలోని త్రాగునీటి సమస్యపై కమిషనర్ నరేష్ బాబు, చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ వార్డులో తిరుగుతూ రానున్న వేసవి కాలం లో తాగునీటి ఏద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలో భాగంగా పర్యటించారు. దీనిలో భాగంగా మినీ ట్యాంక్ లను పరిశీలించి వాటిని మరమ్మత్తు చేయాలని, అదేవిధంగా బోర్లను మరమ్మత్తు చేయాలని, అవసరానికి అనుగుణంగా కొత్త మోటార్లను తీసుకువచ్చి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించి తాగు నీటి సమస్య ఉండకుండా చూడాలని మున్సిపాలిటీ సిబ్బందిని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ సురేష్ బాబు, వైస్ చైర్మన్ యుగంధర్, కాంగ్రెస్ నాయకులు అంజన్ కుమార్ రెడ్డి, ఉమ్మీగారి వెంకటేష్, ఫారూక్ అలీ, బాలరాజు, కుర్వ బీరప్ప, ఎరుకలి పెద్ద భీమన్న, ఎంబిఎల్



రఘు, చెన్నప్ప, రామాంజనేయులు, బొల్లం శ్రీను, వర్కుటి లక్ష్మి రెడ్డి, బీసు కిరణ్, బీసుభరత్, ఉప్పు వీరేష్, కొండల్, ఉట్కూరు ఉషన్న, బంగి రాజు, మేకల వెంకటయ్య పాల్గొన్నారు.

# మదమెక్కిన రెడ్డి కులస్తుల అహంకారం.

**పొగరెక్కిన క్రూరత్వంతో పసికందు ప్రాణం తీసిన వైనం.**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు**

**జి.రవి కుమార్.**

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 23 (వార్త నిర్భయం) నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో దేవుని గుడిలోకి వెళ్లిన బీసీ రజక సోదరులపై కులం అహంకారంతో తీవ్రంగా కొట్టడం,2 నెలల చిన్నారి పసికందును 8 మంది రెడ్ల కాళ్లతో తన్నడంతో పసికందు మృతి చెందిన సంఘటన జరిగింది ఈ లోకం చూడని,అభం శుభం ఎరగని చిన్నారిపై మదమెక్కిన రెడ్డి కులస్తుల దాడిని తీవ్రంగా ఖండించాలి విషాదకరం,మనసును కలిచివేసే దుర్మార్గం సంఘటన.నేరస్తులైన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పార్టీ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశంమేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ ఆధ్వర్యంలో చిన్నారి పసికందు ఆత్మశాంతి కి కొవ్వొత్తుల నిరసనతో డిమాండ్లి ఈ కార్యక్రమంలో టిఆర్పిజి జిల్లా యూత్ అధ్యక్షులు రవికుమార్, సిపిఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు,



చిరంజీవి,టిఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ, బిజెపి నాయకులు కురుమన్న, బురాన్, శీను మరియు రజక కులస్తులు శేఖరు, శ్రీకాంత్, కొండన్న, మన్యం, రాములు తదితరులు పాల్గొన్నారు

# బెల్లాల్ గ్రామపంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల మధ్య పంచాయితీ

బోధన్ ఫిబ్రవరి 23 వార్త నిర్భయం :నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం బెల్లాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల మధ్య జరిగిన సాధారణ సమావేశం చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ తో కలిసి మొత్తం 9 మంది వార్డు సభ్యులు గల ఈ సమావేశాన్ని 5గురు వార్డు సభ్యులు వాకౌట్ చేయడంతో రసాభాసగా మారింది. ఇట్టి విషయమై వార్డ్ మెంబర్ ఓర్సు సతీష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు మేము అహర్నిశలు కృషి చేస్తూ ఉంటే అధికారం ఉంది అని సర్పంచ్, ఉప సర్పంచ్ మమ్మల్ని అడ్డుకుంటున్నారని, అలాగే అభివృద్ధి నేపంతో నిధులను దుర్వినియోగం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మీడియాతో అన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. ఇట్టి విషయమై మీడియా ప్రతినిధి సర్పంచ్ రామావత్ రాజును, ఉప సర్పంచ్



జల్లా అన్నపూర్ణను వివరణ కోరగా గ్రామ అభివృద్ధికి మేము అహర్నిశలు కృషి చేస్తున్నామని, ఇది ప్రజలందరికీ తెలుసని, గత పెండింగ్ బకాయిలకు సంబంధించిన వాటిని 15 ఫైనాన్స్ ద్వారా వచ్చిన వాటితో చెల్లింపులు చేయడం జరిగిందని ఇది అందరి ఆమోదంతో చేయడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగతం



గా తమపై ఈ దుష్ప్రచారం చేస్తున్నారని, మంగళవారం నిర్వహించే గ్రామ కమిటీ సమావేశంలో ప్రజలందరికీ తెలియజేస్తామని అందరి సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని మీడియాతో తెలిపారు. దీనితో రేపటి గ్రామ కమిటీ లో ఏం జరుగుతుంది అనేది వేచి చూడదగ్గ ఒకింత ఆసక్తికర అంశంగా మారింది.

# దేవరకద్ర, సిసి కుంట ఎస్ ఐ లకు చిరు సత్కారం

సర్పంచ్ రామాంజనేయులు సక్కరి



దేవరకద్ర ఫిబ్రవరి 23 (వార్త నిర్భయం) : – దేవరకద్ర మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ సక్కరి రామాంజనేయులు దేవరకద్ర ఎస్సై బి నాగన్న ను, సీసీ కుంట ఎస్సై ఓబుల్ రెడ్డినీ వెంకటాయపల్లి గ్రామ సర్పంచ్ సకరి రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దేవరకద్ర, సి సి కుంట పోలీస్ ఆఫీసర్స్ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మండలాల్లో నీ ప్రజల మనవరాలు పొందడం అభినందనీయమని అన్నారు.